జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం



## నిజామాబాద్

గురువారం 19 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04



## టీఎన్జీవోస్ అర్బన్, రూరల్ కార్యవర్గాల ఎన్నిక





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ టీఎన్జీవోస్ అర్బన్, రూరల్ కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. అర్బన్ యూనిట్ అధ్యక్షుడిగా జాకీర్ హుస్సేన్, కార్యదర్శిగా మారుతి, రూరల్ యూనిట్ అధ్యక్షుడిగా జ్ఞానేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సంజీవయ్య వ్యవహరించారు.

# బీఆర్ఎస్ కు బాయ్ ...
# హస్తం కు హాయ్




## స్థానిక ఎన్నికల సమీపంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్
## కాంగ్రెస్ లో చేరిన భీమ్ గల్ బీఆర్ఎస్ యువ నాయకులు

**భీమ్ గల్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి** స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయం లో భీమ్ గల్ లో బీఆర్ఎస్ పార్టీ కి పార్టీ యువనాయకులు బిగ్ షాక్ ఇచ్చారు.భీమ్ గల్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నీలం. రవి యువ నాయకులు కర్నె. నరేష్ .భాయి. రాజు సీహెచ్. రాకేష్ బిట్టు. వీరి తో పాటు సురేష్ ,మహేష్,మజ్జు మరి కొందరు యువనాయకులు బుధవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ వీరిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నీలం రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలు మెచ్చిన పాలన ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన జరుగుతుందని, బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మనసున్న నాయకుడిగా పేరు సంపాదించారని ఆయన నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి, టౌన్ అధ్యక్షుడు నర్సయ్య,కన్నె సురేందర్,మల్లెల లక్ష్మణ్, అనంతరావ్, విక్రమ్, సాయిబాబా,పల్లె శేఖర్, కోరాడి లింబాద్రి, పొల్సాని రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోల్డెన్ జూబ్లీ కళాశాలను ఆకస్మిక తనిఖీ డిఐఈవో



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని గోల్డెన్ జూబ్లీ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను,పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులు శుభ్రంగా ఉంచాలని,ఆవరణ లో చెత్త,చెదారం

## చక్కెర ఫ్యాక్టరీలు తెరవకపోతే వందలాది ట్రాక్టర్లతో రైతు ఉద్యమం చేపడతాం

**- న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్**



# యువకుడి హత్య కేసు చేదించిన ఒకటో టౌన్ ఎస్ హెచ్ ఓ

## - ముగ్గురి రిమాండ్ తరలింపు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలోని గంజ్ గోశాల వద్ద జరిగిన యువకుడి హత్య కేసులో ముగ్గురిని రిమాండ్ కు తరలించారు. ఈ నెల 15న రాత్రి సమయంలో ఓ పాన్ షాపు వద్ద జరిగిన గొడవలో గైక్వాడ్ చంద్రకాంత్(22) మృతి చెందిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు మనీష కుమార్, సాయికృష్ణ, రుతిక్ గౌడ్ ను అదుపులోకి తీసుకున్నారు. వీరిని బుధవారం కోర్టు ఎదుట హాజరుపర్చగా.. న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ బి.రఘుపతి తెలిపారు.

# యువకుడి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. సమయానికి అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కృత్రిమ శ్వాస అందించి ప్రాణాలు కాపాడారు. ఈ ఘటన ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. జానకంపేట్ కు చెందిన యువకుడు(24) కుటుంబ కలహాలతో ఉరేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించగా.. గమనించిన కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న 108 ఈఎంటీ లలిత, పైలట్ మురళీకృష్ణ కలిసి సదరు యువకుడికి సీపీఆర్ చేస్తూనే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యువకుడు చికిత్స పొందుతూ కోలుకున్నాడు. సకాలంలో స్పందించి యువకుడి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందిని ఈ సందర్భంగా వైద్యులు ప్రశంసించారు.

# సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి

### దక్కన్ సర్కార్ పోస్టర్ ను ఆవిష్కరించిన లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. బుధవారం కళా ఆర్ట్స్ బ్యానర్ లో కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించిన నిజామాబాద్ జిల్లాకు చెందిన కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న చిత్రం దక్కన్ సర్కార్ పోస్టర్ ని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా సోమాజిగూడ లోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ.. సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని, ఎన్ని కోట్లు పెట్టి తీసామనేది ముఖ్యం కాదని అన్నారు. హీరోలు ఉంటేనే సినిమా కాదు, సినిమా అనేది ఎప్పుడు సామాజిక కోణాన్ని ప్రజలకు ఉపయోగపడేలాగా ఉండాలని అన్నారు.ఈ సినిమా టీజర్ చూస్తుంటే నాకు అలానే అనిపిస్తుందని అన్నారు. ఈ సినిమా ను నిర్మించిన కళ శ్రీనివాస్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఎన్నో కోట్లు పెట్టి సినిమాలు తీయడం కాదని, కోట్లు



లేకున్నా కంటెంట్ ఉంటే అది ప్రజలకు కనెక్ట్ అవుతుందని ఇందుకు దక్కన్ సర్కార్ సినిమా ని చెప్పవచ్చని అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత,దర్శకుడు కళా శ్రీనివాస్ ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు మల్లిక్ ఏం వి కే, కళా శ్రీనివాస్ ఈ చిత్ర హీరో చాణక్య, సామాజికవేత్త రంగనాయకుల సంతోష్ బాబు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షులను సన్మానించిన జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నూతనంగా ఎంపికయినా రాష్ట్ర ఒలింపిక్ సంఘము అధ్యక్షులు జితేంధర్ రెడ్డి, కార్యదర్శులు మల్లా రెడ్డి, కోశాధికారి సతీష్ గౌడ్ లను నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి పుష్పగుచ్ఛం, శాలువా తో సన్మానించారు. బుధవారం హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియం లోని ఒలింపిక్ భవనం లో బాధ్యతలు స్వీకరిస్తుండడంతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన కార్యవర్గం క్రీడాలా అభివృద్ధి కీ కృషి చేయాలని, జిల్లా , నియోజక వర్గ పరిధిలో అన్ని సౌకర్యాలతో స్టేడియయాలు నిర్మించాలని,జిల్లా కేంద్రాలలో కోచ్ లను భర్తీ చేయాలని సూచించారు. జిల్లా కేంద్రం లోని కలెక్టర్ మైదానని తొందరగా నిర్మించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లో క్రీడాలకు సరైన సౌకా ర్యలు లెక్కున్న అంతర్జాతీయ క్రీడాకారులు వున్నారని, మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రానిస్తారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్,తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్,జిల్లా సెపక్ తక్రా కార్యదర్శి,రాష్ట్ర ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 84వ బూత్ కమిటీ ఎన్నిక



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**ఆర్మూర్ పట్టణంలో గల రాజారాం నగర్ లో బీజేపీ 84వ బూత్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, పోల్కం వేణు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా భారత్ వ్యవహారించారు బూత్ అధ్యక్షులు గా ఏం.సురేష్, కార్యదర్శి గా సిహెచ్.రమణ, లాభర్తి ప్రాముఖ్ గా బి.నగేష్, మన్ కీ బాత్ ప్రముఖ్ గా జి.రఘు, వాట్సప్ ప్రముఖ్ గా ఎం.సందీప్, బి ఎల్ ఏ -2 గా టీ. రాకేష్, పన్న ప్రముఖ్ లను ఎన్నుకున్నారు. బీజేపీ జిల్లా నాయకులు గంగోనె సంతోష్, కలిగోట గంగాధర్ మాట్లాడుతూ బీజేపీ లో బూత్ కమిటీ కి చాలా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. లోకసభ అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి బీజేపీ అభ్యర్థులు ధర్మపురి అరవింద్, పైడి రాకేష్ రెడ్డి ఆకాండ మెజారిటీ తో గెలిపించారన లిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి బీజేపీ పార్టీని బూత్ లెవల్లో పటిష్టం చెయ్యాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటలని కోరారు. ఎన్నికైన బూత్ కమిటి ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణ, కార్యకర్తలు పాల్గొన్నారుౌ

# చీటింగ్ కేసులో ఒకరికి ఏడాదిన్నర జైలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** చీటింగ్ కు పాల్పడిన ఒకరికి బోధన్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏడాదిన్నర జైలు శిక్ష విధించినట్లు బోధన్ టౌన్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. మండలంలోని కల్దుర్కి గ్రామానికి చెందిన హన్మంతుపై 2015లో రూరల్ పోలీస్టేషన్లో చీటింగ్ కేసు నమోదైంది. ఆయనను కోర్టులో ప్రవేశపెట్టగా.. విచారించిన న్యాయస్థానం జైలుశిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆమరణ దీక్షను భగ్నం చేసిన పోలీసులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా కొనసాగుతున్న ఆమరణ దీక్షను పోలీసులు బుధవారం రాత్రి భగ్నం చేశారు. ఆమరణ దీక్ష చేస్తున్న సుమన్ మహారాజ్, మహిపాల్ మహారాజ్ లను బలవంతంగా ఆసుపత్రికి తరలించారు.





## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

**రెంజల్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి ):**ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రెంజల్ తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అధికారులకు సూచించారు. రెంజల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఎమ్మార్వో బుధవారం తడిబిలోలి గ్రామంలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించి వారికి సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ డివిజన్ లో బూత్ కమిటీ ఎన్నిక






**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో** నగరంలోని 25వ డివిజన్ లో బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 25వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పల్నాటి కార్తీక్ ఆధ్వర్యంలో బుధవారం కమిటీ ఎన్నుకున్నారు.బూత్ నంబర్ 152,157 బూత్ నెంబర్లకు లకు అధ్యక్షులుగా జగన్,రాకేష్ కార్యదర్శులుగా సల్ల సృజన్,బల్ల ఈశ్వర్, వంశీకృష్ణ లను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం వారికి కాలనీ పెద్దలతో పూలమాల శాలువాలతో సత్కరించారు.

## ఇందిరమ్మ జిల్లా గృహ సర్వేను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**తాడ్వాయి డిసెంబర్ 18( ప్రజా జ్యోతి)**ఇందిరమ్మ ఇళ్ల గృహ సర్వే ను పకడ్బందీగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం ,సి పి ఓ ,ఎంపీడీవో సాజిద్ ఆలి, ఎంపీ ఓ ,సవిత పాల్గొన్నారు.

# గోల్డెన్ జూబ్లీ కళాశాలను ఆకస్మిక తనిఖీ డిఐఈవో



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**జిల్లా కేంద్రంలోని గోల్డెన్ జూబ్లీ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను,పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులు శుభ్రంగా ఉంచాలని,ఆవరణ లో చెత్త,చెదారం తొలగించాలని యాజమాన్యం ను ఆదేశించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది,కళాశాల యాజమాన్యంతో ఇంటర్ విద్య అధికారి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ ఫైల్ లు,రిజిస్టర్లన్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకునీ పని చేయాలన్నారు. అవసరమైన సూచనలు,సలహాలు తీసుకుని జాగ్రత్తగా ప్రతి అంశాన్ని క్రోడీకరించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు,ఫోటో సంతకము తప్పిదం దొర్లితే సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని క్షుణ్ణంగా పరిశీలించి డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. కళాశాల ఆవరణ తో పాటు, తరగతి గదులను,ప్రయోగశాలలను,కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ,పాలనాపరమైన అనుమతులు,పరీక్ష ఫీజుల వసూలు,ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సూచించిన మేరకు ప్రణాళిక బద్దంగా బోధన నిర్వహణ జరగాలని ఆదేశించారు.

# చక్కెర ఫ్యాక్టరీలు తెరవకపోతే వందలాది టాక్టర్లతో రైతు ఉద్యమం చేపడతాం

### న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఎన్ఎస్ఎఫ్, ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీలని తెరవకపోతే భవిష్యత్తులో వందలాది టాక్టర్లతో రైతు ఉద్యమం చేపడతామని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చౌక్ లో రెండువందల మంది రైతులతో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన జిల్లాకు చెందిన రెండు షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో గల రెండు చక్కర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని,దాని కొరకు సబ్ కమిటీ వేసి కాలాయపన చేస్తూ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బోధన్ లో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే సాధీనం చేసుకొని వెంటనే ప్రారంభించాలని, షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న రైతులకి చెరుకు పంట వేయడానికి అవసరమైన అడ్వాన్సులు, బోనస్ లు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజాంబాద్ నగరానికి సమీపంలో సారంగాపూర్ లో ఉన్న సహకార చక్కెర పరిశ్రమను బెల్లం పరిశ్రమగా మార్చి వెంటనే ప్రారంభించాలని, రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను చేపడుతున్నారని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమానికి ఇచ్చిన లిఖితపూర్వక హామీని విస్మరించిందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు నాయకులు ఎఫ్ పి ఓ చైర్మన్ మచ్చర్ల నాగయ్య,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి,ఉపాధ్యక్షులు బి.సాయిలు,పర్వయ్య,అగ్గు ఎర్రన్న,దేవన్న,టి.కృష్ణ గౌడ్ డి.బన్సీ, మార్క్స్, బాబురావు, శ్రీనివాస్ రెడ్డి ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల అరుణ,సుప్రియ వేల్పూర్ లక్ష్మి,ఐ ఎఫ్ టి యు నాయకులు సూర్య శివాజీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గృహకల్పలో మంచినీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నాగారంలోని రాజీవ్ గృహకల్పలో మంచినీటి సమస్య తీవ్రతరమైందని ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో స్పందించిన మున్సిపల్ అధికారులు స్పందించి బోరును రిపేరించారు. స్థానిక అధికారి ఏ ఈ సల్మాన్, ఎలక్ట్రికాల్ ఇంచార్జ జుబేద్ లు మంచినీటి బోరుని పరిశీలించి దానికి సంబంధించిన ఇష్టమేంట్ పై అధికారులకు పంపించి ఆర్ జి కే అపార్ట్మెంట్స్ లో ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కారించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మున్సిపల్ కమిషనర్ కి, ఈఈ కి, ఏఈ సల్మాన్ కి, స్థానిక ఎలక్ట్రికల్ ఇంచార్జ్ జుబేద్ సార్ కి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. అపార్ట్ మెంట్ జనరల్ సెక్రెటరీ పవర్ కృష్ణ, కమిటీ సభ్యులు వేణు గోపాల్, బస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

